TAM పత్రిక

APRIL 2016 VOLUME: 1 ISSUE: 4

ఉగాది మరియు శ్రీరామనవమి

శుభాకాంక్షలతో

మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

TAM పత్రిక

సంపుటి - 1 సంచిక - 4
ఏప్రిల్ - 2016

ప్రధాన సంపాదకులు
Editor in Chief
రాజశేఖర్ చెరుకూరి

TAM Patrika Chair
నాగ ప్రసాద్ గణపనేని

సహాయ సంపాదకులు
Associate Editor
స్వాతి రంగా

నిర్వాహక సంపాదకులు
రాజశేఖర్ చెరుకూరి
శ్రీనివాసరావు దామా

Telugu Association of Maryland
Phone: 571-499-8645
info@tamaryland.org
tampatrika@tamaryland.org

... విషయ సూచిక ...

అధ్యక్షుని సందేశం	3
సంపాదకీయం	4
అంతర్జాతీయ మహిళా దినోత్సవం	5
అందరి బంధువు సుబంధ	11
ఉగాది కవిత	19
తెలుగు తోట పద్యాలు	20
సంక్రాంతి సంబరాలు	25
మానవత	32
మెరిసిన తెలుగు ముత్యాలు	34
Crossword	37
కోలాహలంగా హోలీ	38

The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.

Telugu Association of Maryland

మేరీలాండ్ తెలుగు సంఘం

అధ్యక్ష/ని సందేశం

Srinivas Kukatla
President
Vijay Gorrel
Vice President
Srinivas Samineni
Convener
Vinod Shekhar
Secretary
Srinivas Dama
Treasurer
Venkat Naraharisetty
Jt. Treasurer
G. Rakesh Madhav
Chair - Cultural
Mrs. Kalyani Sunki Reddy
Event Management Chair
Sarada Raghammudi
Chair - Social Media
Mrudula Mallina
Women Sports - Chair
Swathi Ranga
Chair - Decoration/Stage
Kotla Tippareddy
Chair - Sports
Swathi Kuditipudi
Education/Telugu Promotion-Chair
Suma Donga
Membership Promotion - Chair
Murali Batchu
Publicity Chair
Ramki Komakula
Media Chair
Raj Pasumarthi
Community Service - Chair
Vamsi Reddy Ingu
Public Relations - Chair
Naga Prasad Ganapaneni
TAM Patrika - Chair
Anitha Muthoju
Women Forum Chair

"**దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్**" అన్న గురజాడ వారి అక్షర సత్యాలు ఏ దేశానికైనా అతికినట్లు సరిపోతాయి. భౌతికమైన ప్రేమ వల్ల కలిగే ఆనందం శాశ్వతం కాదు. ప్రకాశం జిల్లాలోని ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన నేను మా ఊరిలో చేసిన చిన్న చిన్న మంచి పనులు పేదవారి కళ్ళల్లో ఎంతటి ఆనందాన్ని కలిగించాయో చూసినప్పుడు ఆ సత్యం నాకు అవగతమయ్యింది.

ఒక వ్యక్తిగా నేను కొంత మాత్రమే చేయగలను కానీ ఒక సంస్థ గా చాలా చేయవచ్చు. మన చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ, మన తెలుగు రాష్ట్రాల్లోని మరిన్ని గ్రామాల్లో చాలా మంది జీవితాల్లో వెలుగు నింపొచ్చు అనే స్ఫురణ వచ్చిందే తడవుగా మేరీల్యాండ్ లోని మిత్రుల ముందు అభిప్రాయాన్ని తెలిపినప్పుడు వచ్చిన స్పందన అమోఘం, అనిర్వచనీయం. "నేను సైతం" అన్న రీతిలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సభ్యులుగాను, మరియూ కీలక భాగస్వాములుగాను నిలిచారు.

విశేషమైన ఆదరణతో అనుకున్న నెల రోజులు కూడా తిరగకముందే TAM అవతరణ ఘనంగా మేరీల్యాండ్ లో జరిగడం ఒక అద్భుతం. ఒక రాష్త్ర స్థాయి సంస్థ ఇంత వేగంగా రూపు చెందడం కేవలం అందులోని సభ్యుల చైతన్యానికి నిలువెత్తు నిదర్శనం. ముఖ్యంగా మేరీల్యాండ్ లోని మహిళా సభ్యులు ఒక ఉప్పెనలా ముందుకి వచ్చి ఉత్సాహంగా TAM ఆవిర్భావం ఇంత తొందరగా జరగడానికి కారణభూతమయ్యారు.

మేరీల్యాండ్ నుండి ఎందరో ఉద్ధండులు TAM కి గౌరవ సభ్యులుగా ఉండటానికి సంతోషంగా తమ అభిమతాన్ని తెలియజేయడం TAM విజయాల్లో మొదటిది. ఈ సందర్భంగా శ్రీ డాక్టర్. యడ్ల హేమ ప్రసాద్ గారికి, శ్రీ డాక్టర్. నరిసెట్టి ఇన్నయ్య గారికి, శ్రీమతి పాకాల రాజశ్రీ గారికి, శ్రీ మీర్ అబ్దుల్లా గారికి, శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు గారికి, మరెందరో భుజం తట్టి ప్రోత్సాహం అందించిన వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

"పంచే కొద్దీ పెరిగేది ప్రేమ, చేసే కొద్దీ తిరిగి పొందేది సాయం" అని నేను నమ్ముతాను. ఈ చైతన్యం ఇలాగే అప్రతిహతంగా కొనసాగుతూ మేరీల్యాండ్ తెలుగు ప్రజల అవసరాలు గమనించి సహాయపడుతూ, తెలుగు వెలుగులు రాజేస్తూ, తెలుగు సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ, మనకు ఎంతో చేసిన మాతృభూమి లోని గ్రామాలకు చేతనయినంత సేవ చేస్తూ TAM ని ఉన్నత విలువలతో నడపడానికి నన్ను తొలి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మేరీల్యాండ్ తెలుగు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అందరి అంచనాలు అందుకునేలా కష్టపడతాను అని వాగ్దానం చేస్తున్నాను.

మీ....కూకట్ల శ్రీనివాస్
TAM President - మేరీలాండ్ తెలుగు సంఘం

సంపాదకీయం

సంతోషం సగం బలం !

ఆనందంగా ఉండాలి అంటే ఏమి చెయ్యాలి? చూడటానికి ఇది చిన్న ప్రశ్న లాగా ఉంటుంది. కానీ ఆచరణలో కొంత మందికి అసాధ్యంలా గోచరిస్తుంది. ఆనందంగా ఉండాలి అంటే ముందు బాధపడకుండా ఉండాలి. ఇదీ చిన్న విషయం కాదు చాలా మందికి. అసలు మనిషన్నాక బాధ, ఆనందం అత్యంత సహజం. అవి అన్నదమ్ములు లాంటివి అన్న విషయం మనం గుర్తించాలి. కష్టము, సుఖము రాని మానవుడు ఉండడు (దేవుడికి కూడా కష్టాలు ఉంటాయి లెండి..సినిమాల్లో చూడలేదా ఏంటి). కష్టాలు అలలు లాంటివి. అవి అలా వచ్చి ..ఇలా వెళ్తాయి..కానీ అసలయిన చిక్కల్లా కొంత మంది ఆనందకరమైన ఘడియలు మర్చిపోయి మనసుని కష్టపెట్టే విషయాలు మాత్రమే గుర్తుంచుకుని బాధ పడుతూ ఉంటారు. అంటే మనం మన జీవితంలో ఆనందం కంటే విషాదకరమైన సంఘటనలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం అని అర్ధం. తరచి చూస్తే దీనికి కారణం ఎవరు? మనమే ! మరి మన చేతిలో ఉన్న చిట్కాని మనం ఎందుకు పాటించలేకపోతున్నాం? దీనికి కోపం, అసూయ, ద్వేషం, బద్దకం వంటి ఎన్నో కారణాలు ఉన్నాయి. చాలా మంది ఏదన్నా పని చెయ్యలేకపోతే ముందు దానికి సాకులు వెతుకుతారు. సమయం చిక్కలేదు అని ఒకరు, వేరేవారి తప్పు వల్ల నేను చెయ్యలేకపోయాను అని ఇంకొకరు, అలాంటి పనులు చెయ్యడం నా స్థాయికి తక్కువ అని మరొకరు...ఇలా ఎవరి కారణాలు వారు వెతికే ప్రయత్నంలో ఉంటారు. నిత్యజీవితంలో ఇలాంటి ఎంతో మంది మన చుట్టూ కనిపిస్తారు. కారణాలు వెతికే సమయాన్ని కనీసం పని మీద పెడితే కనీసం కొన్ని సార్లు అయినా పని పూర్తి చెయ్యగలుగుతాం. మనం రోజూ చేసే పనులు ఒకసారి గుర్తుచేసుకుంటే ఎన్నో పనికి రాని పనులు ఉంటాయి. ఎక్కువగా T.V చూడటం, సోది కబుర్లు చెప్పుకోవడం...ఇంటర్నెట్ మీద సమయం వెచ్చించడం లాంటివి కొన్ని. పక్క వారి విజయాలు చూసి అసూయ చెందడం..వారు మంచి పనులు చెయ్యడం లేదు అని విమర్శించడం, తమ అసమర్ధత కప్పిపుచ్చుకోవడానికి కోపం నటించడం మానేసి చేసే పని మీద శ్రద్ధ పెట్టాలి. ఇవి మనమే చెయ్యలేక పోతే మన పిల్లలకు చెప్పే అర్హత కోల్పోతాము. అందరినీ అన్ని సార్లు విజయం వరించదు. అసలు పరాజయం పక్కన మాత్రమే విజయానికి వెలుగు ఉంటుంది. "మన మదిలోని ఆలోచనలకు మనమే రారాజు" అని ఒక మహానుభావుడు అన్నాడు. అంటే దాని అర్ధం మనం ఆనందంగా ఉండాలా వద్దా అని నిర్ణయించుకోవలసింది మనం. మనల్ని పనిగట్టుకుని ఆనందపరచే వారు ఎవరూ ఉండరు అన్న సత్యాన్ని గ్రహించాలి. అందరూ మన తల్లిదండ్రులు కాలేరు. అది అన్ని వేళలా సాధ్యం కాదు.

మనం ఎలా ఉండాలో నిర్ణయించుకోవలసింది మనమే..పక్క వారు కాదు. కాబట్టి విజయం వైపు అడుగులెయ్యడానికి కావలసిన చిట్కాలు అవలంభిద్దామా?? ఇప్పటికి సెలవు ..

మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక

సరిలేరు మీకెవ్వరు....

(TAM ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు)

ఆడదే ఆధారం మన కథ ఆడనే ఆరంభం అని ఒక కవి అన్నారు. మగవారు చేసే అన్ని పనులు ఆడవారు చేయగలరు కానీ.. కొన్ని శక్తులు ఆడ వారికి మాత్రమే దేవుడిచ్చిన వరాలు.. వాటి మీద సర్వ హక్కులూ వారివే.. అందులో జన్మ నివ్వగల సృష్టి కార్యం నుంచి.. మాతృత్వపు మమతానురాగాలతో మైమరపించగల మహత్యం దాకా...ఎన్నో ఉన్నాయి. కార్యేషు దాసిగా, కరణేషు మంత్రిగా మరెన్నో రూపాలకు ప్రతిరూపం అయిన ఆడవారు లేనిదే ఒక్క రోజు కూడా ఏ కుటుంబం సంతోషంగా ముందుకు సాగలేదు. గంపెడంత సంతానాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే ప్రక్రియలో ఇంటికే అంకితమయిన "ఆనాటి" మహిళ నుంచి...ఉద్యోగంతో పాటు ఇంటినీ చక్కదిద్దుకోగల సమర్ధత సాధించిన "నేటి" మహిళ వరకు....నేర్పు..ఓర్పులో తమకు ఎవరూ సాటి లేరని నిత్యం నిరూపిస్తూనే ఉంటారు...అటువంటి ఆడవారిని రోజూ స్మరించుకున్నా రుణం తీరనిది. అయినా ఈ తీరిక లేని జీవనంలో వారికి ఒక రోజుని ప్రత్యేకంగా కేటాయించి 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' పేరిట ప్రతి ఏటా మార్చి 8, 2016న జరుపుకోవడం అభినందనీయం..

అది జన్మనిచ్చిన తల్లిని తలచుకునే తరుణం..

మమకారాన్ని పంచిన సోదరీమణులను స్మరించుకునే సుదినం..

జీవితాంతం తోడుండటానికి నడచి వచ్చిన అర్ధాంగిని ఆదరించే ఆత్మీయ దినం..

అదే ప్రపంచ మహిళా దినోత్సవం..

అన్ని రంగాల్లో రాణిస్తూ మరెంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న TAM మహిళా సభ్యుల ఆధ్వర్యంలో 50 మందికి పైగా మహిళలు పాల్గొనగా 'ప్రపంచ మహిళా దినోత్సవ ' వేడుకలు మార్చి 12, 2016 న ఘనంగా జరుపుకున్నారు. ఆనందోత్సాహాలతో సాగిన ఈ వేడుకలకు ఎల్లికాట్ సిటీ, మేరీలాండ్ లోని '**యువ డాన్స్ అకాడమీ**' వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేరీలాండ్ యూనివర్సిటీకి చెందిన ప్రముఖ వైద్యురాలు శ్రీమతి గట్టు కాంచన గారు విచ్చేసారు. స్త్రీలు సాధించలేనిది ఏదీ లేదంటూ అన్ని రంగాల్లో ఆడవారు ముందంజ వేయాలని మహిళా సభ్యులందరూ ఆకాంక్షించారు.

ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన TAM సంస్థకు, హాజరయిన మహిళలందరూ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఉత్సాహకరమయిన ఆట పాటలతో మహిళలందరూ ఆనందంగా గడిపారు. ఆటలలో విజయం సాధించిన మహిళా మణులు కిరణ్, రుచి, స్మిత, సరస్వతి, రాధ గార్లకు శ్రీమతి కాంచన గారు మరియు "పారడైజ్ ఇండియన్ కుజీన్" వ్యవస్థాపకురాలు శ్రీమతి కల్యాణి గారు బహుమతులు అందజేసారు.

ఈ కార్యక్రమాన్ని ఇంత తక్కువ సమయంలో సుసాధ్యం చేసిన TAM సాంస్కృతిక విభాగం, ఈవెంట్ మేనేజ్మెంట్ విభాగం, అలంకరణ విభాగం లోని సభ్యులందరికీ TAM ప్రెసిడెంట్ కూకట్ల శ్రీనివాస్ గారు మరియు TAM బోర్డ్ డైరెక్టర్లు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు ముందు ముందు మరిన్ని జరుపుకోవాలని మహిళా సభ్యులందరూ ఆకాంక్షించారు.

UNIFY
Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA services
- Unify AppWorld

Unify Solutions, Inc.

4 West Rolling Crossroads, Suite# 9, Catonsville, MD 21228

Phone: (410) 455-5152 | Fax :(410) 455-5153

http://www.unifysolutions.com

icore
Infotech

- IT Consulting
- Application Development
- IT Training (Class Room & Online)
- Health Information Technology
- Search Engine Optimization

ICORE INFOTECH INC

8726 Town and Country Blvd, Suite 101, Ellicott City, MD 21043

Phone: 1 (301) 221-6677 | hr@icoreinfotech.com

www.icoreinfotech.com

TAM కి విశిష్ట సేవలు అందించిన ఫణి మరువాడ కి ఆత్మీయ పురస్కారం



SUBBARAYUDU JAKKAMPUDI

REALTOR® • BROKER

SUN PROPERTIES, INC.

(Licensed in Virginia and Maryland)

Phone: 301-258-9094

Cell: 301-919-2416

Fax: 240-823-1966

subbarayuduj@mris.com

www.jakkampudirealty.com

7425 NEEDWOOD ROAD

ROCKVILLE, MD 20855

REALTOR®

MRIS®

Paradise Indian Cuisine

- Bar
- Lunch Buffet
- Catering up to 5000 people
- Banquet Facility
- Catering Delivery

Paradise Indian Cuisine (Formerly Indiclub)

1660 Whitehead CT, Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | Phone: 410.594.0650
E-Mail: paradisemaryland@gmail.com

issi INTERNATIONAL SOFTWARE SYSTEMS INC.

CMMI LEVEL 3

ISO 9001:2008

LOCATION

International Software Systems, Inc. (ISSI)
7337 Hanover Parkway Suite # A
Greenbelt MD 20770

Phone: 301-982-9700
Fax: 301-982-0500
Toll free: 1-877-982-ISSI

అందరి బంధువు "సుబంధ"

నేటి సమకాలీన పరిస్థితుల్లో మనిషిని డబ్బుతో బేరీజు వెయ్యడం పరిపాటి అయిపోయింది. ఎవరు ఎంత వెనకేసారు అనేదే లెక్క. లెక్కల్లో కూడికలే తప్ప...తీసివేతలు...గుణకారాలు..నేటి సమాజం బొత్తిగా మర్చిపోయింది. మమకారాలు...మంచితనం సంగతి సరే సరి ! అవి అంగట్లో డబ్బు పెట్టి కొందామన్నా దొరకని వస్తువులైపొయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో పక్క వారి గురించి కూడా ఆలోచిస్తూ...మన తోటి పౌరులు హాయిగా ఉంటేనే మనం కూడా హాయిగా ఉన్నట్లు అని భావించే అరుదయిన సమాజానికి చెందిన కొంత మంది సభ్యులు ఏకతాటిపైకి వచ్చి స్థాపించిన సంస్థ పేరే "సుబంధ". ఇది ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న చిన్న సంస్థ అయినా...ఆశయంలో చాలా పెద్దది.

"సుబంధ వెనుక కథ"

సరిగ్గా 3 సంవత్సరాల క్రితం 2013లో అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఒక తెలుగు కుటుంబంలో అనుకోని అగాధం ఏర్పడింది. ముచ్చటగా ప్రేమించి పెళ్ళి చేసుకున్న తెలుగు జంట..అందరిలాగే ఆశల సౌధం నిర్మించుకునే ఆశయంతో అమెరికాలో అడుగుపెడితే అనుకోని అవాంతరం..ఆ జంటలోని భర్తకి మెదడుకి సంబంధించిన వ్యవస్త హఠాత్తుగా మూగబోయింది. అటువంటి స్థితిలో ఆ కుటుంబం ఎదుర్కున్న మానసిక క్షోభ కళ్ళారా చూసిన సందీప్ బండి, రామకృష్ణ కానుగంటి, భార్గవ్ దేవరం, రాహుల్ బండారు, ఆదిత్య కుర్రా అందరిలాగా అయ్యో పాపం అని సరిపెట్టుకోలేదు. తమ స్నేహితులందరినీ కూడగట్టి తమ వంతు ఆర్ధిక సహాయం చేసారు.

విశాఖ జిల్లా పాడేరు ఏజెన్సీ లో నిర్వహించిన వైద్య శిబిరం లో మందుల పంపిణీ

ఇది జరిగిన కొన్ని రోజులకే వీరికి మరొక నిరాశపరిచే నిజం తెలిసింది...ఇండియాలో ఉన్న తమ ప్రియమైన గురువు గారి బిడ్డ, మరియు తమ స్నేహితుడు అయినటువంటి వ్యక్తికి కాన్సర్ అని తెలిసింది. అతను పూర్తిగా లేచి తిరగలేని పరిస్థితిలో..అత్యంత ఆధునికమయిన పరికరం కొని పంపించడం ద్వారా నడవడానికి సహాయం చేయగలిగారు. ఇది కూడా స్నేహితుల ద్వారానే సాధ్యం అయింది. ఇలాంటి బాధాకరమయిన సంఘటనల నుండి వచ్చిన బలమయిన సంకల్పమే "సుబంధ" స్థాపన.

"సుబంధ ముఖ్య ఉద్దేశం"

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబంలో ఉన్న ప్రేమాభిమానాల చేత ఒకరికి కష్టం వస్తే వెన్నంటి ఉండటానికి తోడుగా ఎవరో ఒకరు ముందుకు వచ్చేవారు. ఇప్పుడు అన్నీ చిన్న చిన్న కుటుంబాలు..దేశానికి ఒకరు...ఖండానికి ఒకరు..ఎవరి పనిలో వారు తలమునకలు..ఇలాంటి స్థితిలో ఎదుటి వారి నుండి సహాయం ఆశించడం చాలా కష్టం. సమాజంలో ఉండే అవసరాలు చాలా ఎక్కువ..దానికి సరిపడ నిధులు సమకూర్చడం..సమయం వెచ్చించడం..ప్రతి వ్యక్తికీ సహాయం చెయ్యడం యే ఒక్కరి వల్లనో సాధ్యపడదు. కానీ ఇలా అనుకుని అందరూ వెనకడుగు వేస్తే ఈ పరిస్థితులు మారవు.

సమాజంలో స్తితిగతులు మెరుగు పరచడానికి అవసరమయిన విద్య, వైద్యం, త్రాగు నీరు మొదలగు ముఖ్యమైన విషయాల్లో సహాయం అందించే ముఖ్యమైన ఉద్దేశ్యంతో 2013 డిశెంబరు నెలలో "సుబంధ" ఆవిర్భావం జరిగింది. సంస్థ ఏర్పడిన కొత్తల్లో నిర్వహించిన కార్యక్రమాలకు "తానా" వారు అందించిన సహకారం మరువలేనిది. ఆ తరువాత "సుబంధ" స్వతంత్రంగా పనిచెయ్యడం ఆరంభించింది.

మానసిక వికలాంగులకు సహాయం

"నిధులు...కార్యక్రమాలు"

ఇంతింతై వటుడింతై అన్న రీతిలో ఎదిగిన "సుబంధ" లో నేడు 100 మందికి పైగా నెల వారీ ధన సహాయం చేసే మిత్ర బృందం సభ్యులుగా ఉండటం గర్వ కారణం. ఈ సంఖ్య రోజు రోజుకీ పెరుగుతూనే ఉండటం సమాజంలో ఇంకా మిగిలి ఉన్న మంచితనానికి నిదర్శనం. తోచినప్పుడు సహాయం చేసే కన్నా...ప్రతి నెలా కొంత మొత్తం తమ జీతంలోంచి వెచ్చించే విధంగా ఈ ఏర్పాటు జరిగింది. దీని నుంచి సమకూరిన నిధులతో తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకూ దాదాపు 20 కి పైగా ప్రయోజనకరమైన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో పాఠశాలలకు పుస్తకాలు మరియు బెంచీలు, త్రాగు నీరుకు సమస్య ఉన్న గ్రామాల్లో మంచి నీటి ఫిల్టర్లు, మందుల సహాయం మొదలగు ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. ఎంతో ప్రయాసకోర్చి విశాఖ జిల్లా పాడేరులోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంఘానికి చెందిన 1000 మందికి పైగా విద్యార్థులకు చర్మవ్యాధుల నివారణకు చేపట్టవలసిన చర్యల గురించి జిల్లా ఆరోగ్య అధికారి సహాయంతో సుబంధ చేపట్టిన కార్యక్రమం అందరి మన్ననలను పొందింది. అందరూ వెళ్ళడానికి సయితం భయపడే ప్రాంతానికి ధైర్యంగా వెళ్ళి మందుల పంపిణీ చెయ్యడం సుబంధ సైనికుల సాహసానికి కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. "సుబంధ"లో సేకరించిన నిధులలో 99 శాతం సహాయ కార్యక్రమాలకే వెచ్చించడం జరుగుతుంది. కేవలం 1 శాతం మాత్రమే నిర్వహణ కోసం ఖర్చుపెట్టడం జరుగుతుంది.

మానసిక వికలాంగులకు సహాయం

ప్రతి కార్యక్రమం నిర్వహించిన తరువాత దానికి సంబంధించి చేసిన ఖర్చులు నయా పైసలతో సహా గౌరవ సభ్యులందరికీ "వాట్సాప్" గ్రూప్ ద్వారా తెలియజేయడం పారదర్శక పనితీరుకు దర్పణం.

"నిస్వార్థ సేవ"

సుబంధ మొదటి నుండి ఎటువంటి లాభాపేక్ష లేకుండా తమ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. సుబంధ నిర్వహించే కార్యక్రమాల్లో ఎటువంటి ఆర్భాటం లేకుండా ప్రభుత్వోద్యోగులతోనే నిర్వహిస్తుంది. సుబంధ నిర్వహించే కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా ఎక్కువగా విద్య మరియు వైద్య రంగానికి చెందిన ప్రభుత్వోద్యోగులే ఆహ్వానించబడతారు. సుబంధ తెలుగు రాష్ట్రాల్లో లాభాపేక్షలేని "బసవ తారకం మెమోరియల్ కాన్సర్ హాస్పిటల్", "ఖమ్మం NRI గ్రూప్", "చిరాగ్ ఫౌండేషన్" మొదలగు సంస్థలతో కలిసి పనిచేస్తుంది. తాము చేసే కార్యక్రమాల్లో వీరి నుండి కూడా సహాయం పొందుతుంది. ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకునే వారందరూ స్వచ్ఛందంగా పని చేయడం పేర్కొనదగ్గ అంశం.

"భవిష్యత్ కార్యాచరణ"

సుబంధ ముఖ్య ఉద్దేశం తెలుగు రాష్ట్రాల ప్రజలకు తమకు తోచిన రీతిలో ఉడతా భక్తిగా సహాయపడటమే అయినా...2015 లో చెన్నైని అతలాకుతలం చేసిన భారీ కుంభవృష్టిలో నష్టపోయిన వారికి సయితం కులమత, జాతి భేదాలు లేకుండా తమ సహాయం అందించారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని "TAM" మరియూ "సుబంధ" కలిసి పరస్పర సహాయంతో చెయ్యడం జరిగింది. ఇంతే కాకుండా తమకు ఉన్నత చదువు, ఉద్యోగావకాశం కల్పించినటువంటి అమెరికా దేశంలో పేదవారికి సయితం సాయం అందించే దిశగా ముమ్ముందు అనేక కార్యక్రమాలు చెయ్యటం "సుబంధ" ప్రణాళికలో భాగం.

సుబంధలో సభ్యులుగా చేరడానికి మరియు సుబంధ గురించి మరింత సమాచారం కోసం www.subandha.org వెబ్ సైటు ను చూడండి.

సుబంధ సైనికుల సహాయ కార్యక్రమాలు

సుబంధ సైనికుల సహాయ కార్యక్రమాలు

Telligen Tech
Information Technology Services

- Data Warehousing
- Application development
- Project Management
- Business Intelligence
- Identity and Access Management

Telligen Tech
2740 Airport Drive, Suite 190, Columbus, OH 43219
Phone : (614) 934-1554 | Fax : (614) 934-1001
http://www.telligentech.com

APEX IT SERVICES
Envision >> Execute >> Excel

- WebSphere MQ
- WebSphere Message Broker
- WebSphere Information Integrator
- WebSphere Application Server *and*
- WebSphere Portal Server

APEX IT Services
10632 Little Patuxent Parkway, Suite 107, Columbia, Maryland 21044
info@apex-its.com | careers@apex-its.com | http://usa.apex-its.com

PACE
COMPUTER SOLUTIONS

- Oracle Applications Consulting
- SOA/BPM/Integration
- Enterprise Portal
- Information Management
- Peoplesoft Upgrade
- Health IT

PACE Computer Solutions, Inc
10500 Little Patuxent Pkwy, Suite # 310,
COLUMBIA, MD 21044
P: (443) 539-0290 | F: (443) 539-0292 | info.us@pace-solutionsinc.com
http://pace-solutionsinc.com/

4A Consulting
Business and IT Solutions

- Program/ Project Management
- SupportData Management (Governance & Architecture)
- Enterprise/ Solutions Architecture
- Support Proposal Development Staff Augmentation
- Product Development

4A Consulting LLC
3312 Hibiscus Ct., Ellicott City, MD 21043
Phone: (304) 610-2077 | Fax: (410) 750-3828 | contact@4a-consulting.com
www. 4a-consulting.com

MARION MORTGAGE, LLC
(NMLS - 176854)
RAMBABU YADLAPALLI (NMLS-874176)
RPALLI@MARIONMORTGAGE.COM
14637 LEE HIGHWAY # 103
CENTREVILLE, VA 20121
CELL : 7036354022
FAX : 571432-5815

EXECUHOME
REALTY
Ram Sammeta
REALTOR®
Office Phone: (443)384-6000
Direct Phone: (469)271-8688
Direct Fax: (443)632-9394
www.execuhome.com
rsammeta@gmail.com

DebuT SoluTions
9520 Berger Rd , Suite # 212 ,
Columbia MD 21046
Contact # 410 245 1541 (M) 410 381 8001 (F)
Email : hr@debutsolutionsinc.com
www.debutsolutionsinc.com

SNEHA INDIAN CUISINE

yuva DANCE ACADEMY

Address : 3240 Corporate Ct Suite E, Ellicott City, MD 21042, USA

Phone No : +1 410 236 4567
+1 571 499 8645

Email-Id : info@yuvadanceacademy.com

PMP Easy.com

PMPEASY.com
Technoville Consulting Inc
703-851-7314
MyPMP@PMPEASY.com

PMP® TRAINING

ఉగాది కవిత

శ్రీ దుర్ముఖి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
2016
నూతన వర్షానికి పునాది ఉగాది
పాత తప్పులకు సమాధి ఉగాది
మేటి ఆలోచనలకు నాంది ఉగాది
షడ్రుచుల సమ్మేళణం ఉగాది !!
ఈ ఉగాది మిగల్చాలి "తీపి" గుర్తులు
ఈ ఉగాది మరపించాలి "చేదయిన" జ్ఞాపకాలు
ఈ ఉగాది "పులుపు" పెంపొందించాలి మీ నేర్పు
ఈ ఉగాది పోగొట్టాలి బాంధవ్యంలో "వగరు"
ఈ ఉగాది రూపు మాపాలి శత్రువుల మధ్య ప్రతీ "కారం"
ఈ ఉగాది "ఉప్పు"తో లభించాలి సరికొత్త ఉత్సాహం
Wishing you a very
Happy & Prosperous Ugadi
WWW.TAMARYLAND.ORG

తెలుగు తోట పద్మాలు - 2016

వారు చేసిన, చేస్తున్న సేవలకు పురస్కారాలు కొలమానం కాకపోయినా...గొప్ప కార్యాలను సత్కరించడం ద్వారా మరింత మందికి వారి గొప్పదనం తెలియజేసినట్లు అవుతుంది. ఈ సత్కారం మనుషులకు కాదు...వారి మమతలకు, నిస్వార్ధ పూరితమయిన సంఘసేవకు...ముందు తరాలకు వారు పరచిన పూల బాటలకు..తమ రంగాల్లో తొక్కిన్న కొత్త పుంతలకు..

తెలుగు వారి ఖ్యాతి దశ దిశలా విరాజిల్లజేస్తున్న ఈ మహామహులందరికీ TAM శిరసు వంచి నమస్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

కేంద్ర ప్రభుత్వం 2016 సంవత్సరానికి గాను ప్రకటించిన పద్మ పురస్కారాల్లో విరబూసిన మన తెలుగు పద్మాలు వీరే..

పద్మవిభూషణ్

- చెరుకూరి రామోజీరావు (సాహిత్యం, విద్య, జర్నలిజం)
- యామిని కృష్ణమూర్తి (నృత్యం)

పద్మభూషణ్

- సానియా మీర్జా (క్రీడలు - టెన్నిస్)
- సైనా నెహ్వాల్ (క్రీడలు - బాడ్మింటన్)
- యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ (సాహిత్యం, విద్య)
- డాక్టర్ || నాగేశ్వరరెడ్డి (మెడిసిన్, గాస్ట్రో ఎంట్రాలజీ)
- ఆళ్ళ వెంకట రామరావు (సైన్స్ అండ్ ఇంజినీరింగ్)

పద్మశ్రీ

- S.S రాజమౌళి (సినిమా)
- యార్లగడ్డ నాయుడమ్మ (పిల్లల వైద్యం)
- సునీత క్రిష్ణన్ (సాంఘిక సేవ)
- డాక్టర్ || T.V నారాయణ (సాంఘిక సేవ)
- K లక్ష్మా గౌడ్ (కళలు)
- డాక్టర్ || మన్నం గోపీచంద్ (వైద్యం- హృద్రోగం)
- డాక్టర్ || ఆళ్ళ గోపాలక్రిష్ణ గొఖలే (వైద్యం- హృద్రోగం)

BEST BRAINS

ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK

for as low as $79 per month

ONE-ON-ONE ATTENTION
COMMON CORE CURRICULUM

ABACUS
Can your child calculate 394 x 487 within a matter of seconds without a calculator?
Yes, we can improve your child's speed and accuracy in math while developing his/her photographic memory.

MATH
Is your child bored of repetition?
Our non-repetitious program motivates your child to learn math and improve critical thinking while solving analytical problems.

ENGLISH
Is your child getting enough nourishment in English?
Our English program includes Reading Comprehension, Intensive Writing, Spelling, Vocabulary and Grammar to help your child excel in all areas of English.

G.K.
Does your child learn beyond what is taught in school?
We provide the first and only available GK program in the U.S. designed to make your child a global competitor.

*Multiple subject discounts available

ROCKVILLE
401 East Jefferson Street #102, Rockville, MD 20850
rockville@bestbrains.com
Phone: 301-744-0000

GERMANTOWN
19741 Executive Park Circle
Germantown, MD 20874
germantown@bestbrains.com
Phone: 301-540-3330

ELLICOTT CITY
8455 Baltimore Ntl. Pike, Ste #E
Ellicott City, MD 21043
ellicottcity@bestbrains.com
Phone: 410-698-1700

www.bestbrains.com

Estate Home Realty
240-200-4009
estatehome.realty@gmail.com

INNOSOFT
INSPIRING INNOVATION
2111 Wilson Blvd.,Suite 600,
Arlington, VA 22201

- Datbase Management
- Cloud Engineering
- Software Engineering
- Identity & Access Management
- Business Intelligence

P: (573) 230-1625 | contact@innosoft.com | www.innosoft.com

Primatech Solutions Inc
Success Comes with Connectivity

Primatech Solutions Inc
5850, Waterloo Rd,
Suite 140, Columbia, MD 21045
Ph (516) 8508949

Adil Analytics Inc
Accelerate Automate Innovate

- Web Design
- Application Development
- Integration Solutions
- Staffing Services

Adil Analytics, Inc.
50 Alberigi Dr, Suite#106, Jessup, PA 18434
P: (570) 267-8517 | admin@adilanalytics.com | www.adilanalytics.com

JOB Guaranteed QA Training

BvEN J
QA Training

- $500 Only
- Job Guaranteed
- QA Training Manual
- Automation (QTP)
- Selenium
- Mobile Testing

BvenJ Technologies
Class Room Training in Ellicott City, Owings Mills.
Contact @ (703) 786-6886

ISKCON of BALTIMORE

NEW KULINA GRAM DHAM

200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228

ISKCON®
BALTIMORE

POLAR

- Strategic Solutions
- Digital Technologies
- Business Intelligence
- Quality Assurance
- Staff Augmentation
- BPO Services

Polar IT
6095 Marshalee Drive, Suite 250
Elkridge, MD 21075
P: (410)-981-9981 | F: 1-800-344-5172 | contactus@polarits.com
www.polarits.com

మేరీలాండ్‌లో సంక్రాంతి సంబరాలు

జనవరి 16, 2016న మేరీలాండ్ లో ప్రవాస భారతీయులు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా చంద్ర వలేరి విచ్చేసారు. చంద్ర వలేరి వాషింగ్టన్ డి.సి.లోని భారత రాయబార కార్యాలయంలో సెక్రెటరీగా సేవలందిస్తున్నారు. ఆమె తన ప్రసంగంలో TAM సాంస్కృతిక కార్యక్రమాలను శ్లాఘించారు. ఎవరికైనా ఎపుడైనా ఏదైనా వీసా సమస్య వచ్చినా లేదా రాయబార కార్యాలయపు సేవలు అవసరమయినా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. తొలుత TAM అధ్యక్షులు కూకట్ల శ్రీనివాసరావు గారు సంక్రాంతి సంబరాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విశిష్ట అతిథి చంద్ర వలేరి తల్లి గారిని వేదిక పైకి ఆహ్వానించారు.

సంక్రాంతి సంబరాలలో భాగంగా అనేక రకాల ఆటల పోటీలను నిర్వహించారు. "ఒక్క మహిళ" గేం షోలో భాగంగా రకరకాల ఆటలపోటీలు నిర్వహించారు.

మగవారికి "ఒక్క మగాడు" గేం షో నిర్వహించారు. స్ట్రాతో సీరియల్ భాగాలను గ్లాసులో వెయ్యడం, బాల్స్ ట్రేలో నుండి తీసి గ్లాసులో వేయుట వంటి ఆటలను నిర్వహించారు. "ఒక్క మగాడు" పోటీలో విజేతగా భగత్ యార్లగడ్డ నిలిచారు.

అన్నింటి కన్నా ముందుగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలందరూ ఎంతో ఉత్సాహంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. చూసే వారికి అవి ఇంద్రధనస్సులా, హరివిల్లులా అనిపించేంతగా అబ్బురపరచాయి. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అనిత ముత్తోజు, శివకుమారి ముక్కపాటి తదితరులు వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో గెలిచిన ముగ్గురికి వాచీలు, గిఫ్ట్ కార్డులు బహుమతులుగా అందజేసారు.

కార్యక్రమం మరియు పోటీలు అద్యంతం ఉత్సాహభరితంగా, అత్యంత ఆహ్లాదంగా జరిగాయి. భోజనాలు "పారడైజ్ ఇండియన్ కుజీన్" వ్యవస్థాపకులు వన్నెంరెడ్డి శ్రీధర్ గారి సౌజన్యంతో అందజేయబడ్డాయి.

చివరిగా TAM సభ్యులు అందరూ కొద్దిసేపు కోలాటం ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలను రాకేష్ మాధవ్ గారు, శ్రీలక్ష్మి చాపరాల గారు, అర్చన కత్తి గారు, అనిత ముత్తోజు గారు, సురేష్ గెడ గారు నిర్వహించారు.

కార్యక్రమానికి హాజరైన చిన్నరులందరినీ ఒకచోట కూర్చోబెట్టి వారికి పెద్దలందరూ భోగి పళ్ళు పోశారు.

TAM
సుస్వాగతం!!

MARYLAND

స్వాగతం!

సంక్రాంతి

softcon
anything is possible

2604 E. Dempster Street,
Suite #209, Park Ridge, IL 60068,
Ph : 847-296-1010
Fax : 847-296-2060
info@softcon-us.com
www.softcon-us.com

- 24x7 eSolutions
- Information Integration & Customer Management
- Customer Informaction
- Infrastructure & Network Services
- Strategic Consulting
- Enterprise Solutions
- Systems Integration
- GIS

VTECH

- Application Performance improvement
- Risk Management
- Robustness of Application
- Scalability and Flexibility
- Budgetary benefits
- Staff Augmentation

VTECH LLC

2713 Sunnyside Ln, Ellicott City, MD 21043

Phone: 1 (571) 294-4346 | info@vtech-llc.com | www.vtech-llc.com


CURIE LEARNING
learning with the leader ...
SHARPENING MINDS | STRENGTHENING SKILLS
• Does your child struggle to keep up with schoolwork?
• Do you want assistance planning your child's academic success?
• Do you want to provide your child with a challenging learning environment?
Curie Learning is the place to be!
The Curie Learning Key to Success:
• A disciplined approach to learning through practice and training.
• Comprehensive learning modules taught at the conceptual level.
• Training provided by highly qualified Subject Matter Experts.
Curie Learning is a leading provider of customized after school learning programs for students from Pre K through high school. We offer a host of Advancement and Enrichment programs.
Students trained at Curie Learning have achieved higher academic success rates compared to those without this advanced learning.
Courses Offered:
• Pre-K, Kindergarten and Grade 1 Enrichment Program
• Grades 2-12 Enrichment Program
• Grades 2-12 Advanced Program
• PSAT / SAT / ACT / CO-GAT Courses
• English Writing Program
Corporate Office:
Curie Learning LLC
43250 Stonewall Pond St.,
South Riding, VA 20152
Email: info@curielearning.com
CURIE LEARNING - ELLICOTT CITY CENTER
3240 Corporate Ct, Suite C
Ellicott City, MD 21042
Ph: (443) 325-5298 | 860-906-8786
www.curielearning.com

Www.cvatax.com PH: 301-910-6876
CVATax
Comilang & Varghese Associate

GEORGE GEORGE
(SHAJI)
Ph:(240)565-3677
Erie Insurance
Above all in SERVICE
Brand One Insurance Agency
10451 Twin Rivers Rd Ste 270
Columbia, MD 21044-2388
410-203-9890
Fax: 410-203-9894
brandoneltax@yahoo.com

TRISTAR
REALTY, INC.
Everything We touch turns SOLD!
Johnson Kadamkulathil
Realtor®
Cell : 202-445-7379
Email : Johnson8436@gmail.com
www.go2tristar.com
5397 Twin Knolls Rd, Suite 14, Columbia, MD 21045

SS
EVENT DECORS
Connect with us at sseventdecors@gmail.com
or 859-333-8828/925-286-2672
for your event decoration needs.

మానవత

– రాంకీ కోమకుల

అది వర్షాకాలం. ఒక రోజు మా కుటుంబంతో మేరీల్యాండ్లో ఉంటున్న అన్నయ్య వాళ్ల ఇంటికి వెళ్లాము. బాగా వర్షం పడి అప్పుడే ఆగిపోవడంతో పరిసరాలు తేమతో స్వచ్ఛంగా కనిపిస్తున్నాయి. చెట్లన్నీ మనం స్నానం చేసిన తర్వాత పొందే హాయితో ఉన్నాయి. ఉడతలు బయటికి వచ్చి ఆడుకుంటూ చిందులు వేస్తున్నాయి. నేను కొన్ని ఫొటోలు తీసి ఇంట్లోకి వెళ్ళాను. సాయంత్రం వేళ మా అన్నయ్య వాళ్ళ పాప వచ్చి "అక్కడ ఒక ఉడుత గోడ మీద కూర్చుని అరుస్తుంది, దానికి ఏమో అయ్యింది" అంది. అందరం బయటికి వెళ్ళి ఆ ఉడుతని చూసాం. అది ఒక కిటికీ చివరన ఉంది. ఇంటి పైనుంచి కింద పడితే గానీ అక్కడికి చేరుకోలేదు. దాని దగ్గరగా వెళ్ళి చూసాం. అది గాయపడి ఎక్కడికీ పరిగెత్తలేక సహాయం కోసం మూలుగుతున్నట్లుంది. మళ్ళీ పడుతున్న వర్షం దాని బాధను రెట్టింపు చేస్తుంది. ఏమి చేద్దామా అని ఆలోచించి జంతు సంరక్షణ కేంద్రం వాళ్ళని పిలిస్తే వాళ్ళు ఉడుతని క్షేమంగా చూసుకుంటారని అనిపించిందే తడవుగా ఫోన్ చేసాము. మా చిరునామా, ఉడుత ఎక్కడ ఉందో చెప్పాము. వాళ్ళు ఒక 10-15 నిమిషాల్లో వస్తామని అన్నారు. వర్షం పడుతుండడంతో "మీరు బయటికి రావద్దు, మేమే వచ్చి తీసుకెళతాం" అని అన్నారు.

ఒక పదిహేను నిమిషాల తర్వాత జంతు సంరక్షణ కేంద్రం వారు వచ్చారా అని బయటికి వచ్చి చూసాము. ఆశ్చర్యకరంగా వాళ్ళు అప్పటికే వచ్చి ఆ చీకట్లో ఉడుతను వెతుకుతున్నారు. వాళ్ళకి ఉడుత ఎక్కడ ఉందో చెప్పాము. వాళ్ళు ఒక బోను లాంటిది తెచ్చి ఉడుత దగ్గరికి వెళ్తే అది గట్టిగా అరిచింది. పట్టుకోబోతే బలమంతా కూడదీసుకుని ఒక్కసారిగా అక్కడినుంచి దూకి ఎక్కడికో వెళ్ళిపోయింది. మేమూ, వాళ్ళూ ఆ ఉడుతని వెదకడంలో సఫలం కాలేదు. అది ఎందుకు అలా అరిచింది అంటే, సహాయం కోసం అది వేరే ఉడతలని పిలిచింది అని జంతు సంరక్షణ కేంద్రం వాళ్ళు చెప్పారు. ఉడుత దొరకకపోవడంతో అది క్షేమంగా ఉండొచ్చని ఇంట్లోకి వెళ్ళిపోయాము.

జంతు సంరక్షణ కేంద్రం వారు అంత వర్షంలో ఒక ఉడుత కోసం సమయానికి రావడం చాలా గొప్పగా అనిపించింది. కొన్ని సార్లు ఇతర దేశాల్లో మనుషులకే సహాయం అందక మనం విలవిల్లాడడం చూస్తాము. అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు మనుషులకు గాని, జంతువులకు గానీ ప్రాణాలకు విలువ ఇవ్వాల్సిన సమయం ఇది. సాటి మనిషి అత్యవసర పరిస్థితిలో ఉన్నప్పుడు సహాయం చెయ్యడం, అంబులెన్సు వచ్చినపుడు పక్కకు తప్పుకొని దారి ఇవ్వడం మానవుని కనీస ధర్మం అనిపించింది.

మెరిసిన తెలుగు ముత్యాలు

(పంజాబ్ మేళాలో తెలుగు పంజా)

మేరీలాండ్ లో ప్రతి ఏటా స్థానిక పంజాబీ సోదరులు నిర్వహించే మేళా లో ప్రత్యేక ఆహ్వానంతో తెలుగు వారు పాల్గొనడం జరిగింది. అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో మేరీలాండ్ లోని తెలుగు వారు పాల్గొనటమే కాక బహుమతులు పొందడం చెప్పుకోదగ్గ అంశం. వాలీబాల్ క్రీడలో మొత్తం 8 జట్లు హోరాహోరీగా తలపడగా..తెలుగు సభ్యులు గల "ఎల్లికాట్ చార్జర్స్" ఫైనల్ కు చేరింది. రసకందాయంగా జరిగిన ఫైనల్ లో వీరిపై "బివెంజ్ టెక్నోలజీస్" విజయం సాధించింది. విజేతలకు ట్రోఫీతో పాటు 1000 డాలర్ల బహుమతి లభించింది. ద్వితీయ స్థానం సాధించిన తెలుగు జట్టు "ఎల్లికాట్ చార్జర్స్" లో కోట్ల తిప్పారెడ్డి, తుళ్ళూరి రామారావు, వేణు, యార్లగడ్డ భగత్, యర్రం వెంకట్, గుర్రం వెంకట్, దిలీప్, కొర్రపాటి కిషోర్, హ్రితిక్ సభ్యులు. ఇవే కాక ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డి మరియు కుస్తీ పోటీలు, పసందైన పంజాబీ వంటకాలు అతిథులను అలరించాయి.

Paradigm infotech inc.
Empowering Imagination into Reality

- Product Engineering
- Application Engineering
- Quality Assurance
- Rural Outsourcing
- Consulting

8830 Stanford Blvd, Suite 312,
Columbia, MD 21045.
P: 410-872-1008 | F:410-872-9396 | http://www.paradigminfotech.com

RELIS LLC
INFORMATION MANAGEMENT

Acquisition and Program Management
Process Improvement and QA
Software & Application Development
Health Care IT & Analytics

Relis, LLC
301 Maple Ave West, Suite 220, Vienna, VA 22180
P: (703) 635-7779 | F: (240) 482-8345 | contact@Relis-LLC.com
www.relis-llc.com

TRIGINT SOLUTIONS

IT Consulting
Business Process Management
IT Training
Quality Assurance

TRIGIANT Solutions LLC
22D Montgomery Village Ave,
Gaithersburg, MD 20879
P: (240)654-5757 | info@trigintsolutions.com | www.trigintsolutions.com

TAM Patrika CROSSWORD April 2016

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Answers, Winners names, and names of all people who have correctly answered will be announced in the next edition of TAM Patrika.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the rights to select the winners.
- Any questions related to this can be sent to **tampatrika@tamaryland.org.**



ACROSS:

3. O2 (6)
6. Sail for Pleasure (6)
8. Bird House (4)
10. Capital of New Hampshire - Reverse (7)
11. 45th US State (4)
12. Less High (5)

DOWN:

1. A county name in Maryland State (5)
2. Flip the coin to decide (4)
4. Odorless gas in flash lamps (5)
5. Rough Calculation (8)
7. I can use this Rain or Shine (8)
9. A journey for pleasure (4)

కోలాహలంగా హోలీ

హోలీ పండుగ. పెద్ద వాళ్ళు సయితం పిల్లలుగా మారిపోయి ఆనందించే పండుగ. రంగు రంగుల వేడుక. పిల్లలు..పెద్దలు...ఆడవారు...మగవారు...భారతీయులు...విదేశీయులు... ఎటు చూసినా హోలీ రంగులతో ఆడుకుంటూ ఒక్కటిగా కనిపించారు...భిన్నత్వంలో ఏకత్వం ఏమిటో నిరూపించారు. ఈ సుందర ఘట్టానికి మేరీలాండ్ లోని వెస్ట్ ఫ్రెండ్షిప్ నగరం వేదికగా నిలిచింది. ఆప్రిల్ 3, 2016న Indian Origin Network of Howard County సంస్థ ఆధ్వర్యంలో అత్యంత ఆనందోత్సాహాలతో ఈ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సహకారం అందించి జయప్రదం కావడానికి TAM ముఖ్యభూమిక పోషించింది.

ఉధృతమైన గాలులతో వాతావరణం అనుకూలంగా లేకపోయినా...ఎటువంటి నిరుత్సాహం లేకుండా పాల్గొన్న వందలాది మంది ముందు చల్లని గాలులు సయితం చిన్నబోయాయి. బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సభ్యునిగా ఎన్నికకు పోటీ చేస్తున్న తెలుగు సంతతికి చెందిన ప్రవీణ్ పొన్నూరి గారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి 2000 మందికి పైగా హాజరయ్యారు అని చెప్పారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న వివిధ తరగతుల వారు ఒక్క తాటిపైకి వచ్చి కలిసిమెలిసి

ఈ విధంగా పండుగ జరుపుకోవడం గొప్ప విషయం అని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. భారతీయ సంస్కృతి మూలాల్లోకి వెళితే శ్రీకృష్ణుడు మరియు రాధ సయితం ఈ వేడుకల్లో పాలు పంచుకుని అందరి మధ్య సహృద్భావాన్ని పెంపొందించారని తెలుస్తుంది. ఇంకా ఈ వేడుకల్లో యోగా, నృత్యాలు, 5 మైళ్ళ నడక, జాతీయ గీతాలాపన వంటివి నిర్వహించి పాల్గొన్న వారిని మరింత ఉత్సాహ పరిచారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ వేడుకలు ప్రతి ఏటా జరగాలని...అందరూ ఒక చోట కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

FESTIVAL
OF
TAM


GODAVARI
Truly South Indian
Godavari Maryland
9011 Gaither Rd,
Gaithersburg, MD 20877
+1(301)-977-8600
www.godavarius.com/maryland/


SOCIAL SECURITY ADMINISTRATION USA
accenture
NORTHROP GRUMMAN
ITSSC II
CMS
Edaptive
Intelligently Adapting Technology
MTST/ACA
The District of Columbia
"One City, One Future"
DIR
Dept. of Information Resources
GOVERNMENT
dātu
NewWave
KELLY & ASSOCIATES
LOCKHEED MARTIN
COMMERCIAL
Valsatech
Your Software Quality Advocate
GSA Schedule 70
Se
node JS
Valsatech
Your Software Quality Advocate
Valsatech Test Ecosystem
Source
API
Web
Mobile/IoT
Legacy
< / >
508bot
Databot
Valsatech
Your Software Quality Advocate

SOFTRAMS
REDEFINING IT FRONTIERS

- PORTALS
- DATA ANALYTICS
- BIG DATA INTAKE & MINING
- ANALYTICS & APPS DEVELOPMENT
- SOA & SYSTEMS INTEGRATION
- BPM

Softrams, LLC
42309 Guildhall Drive, Ashburn, VA 20148 USA
p. 571.918.8977 | f. 703.879.7589 | Email: admin@softrams.com
http://softrams.com

C-HIT

- Health Information Technology
- Software Engineering
- Data Management
- Cloud Engineering
- Identity and Access Management

Chags Health Information Technology, LLC(C-HIT)
10500 Little Patuxent Pkwy, suite 430 Columbia, MD 21044
Phone: 1 (301) 850-0630 | Fax: 1 (844) 248-9994 | contact@chitinc.com
www.chitinc.com

R2C Solutions Inc.

- IT Consulting
- Unix Administration
- IT Training
- Big Data Processing

Please contact us for your IT needs @ (510) 205-7976

PerigonSoft

- IT Staffing
- Software Development
- Application Maintenance
- QA Testing
- Software Re-engineering
- IT Training

10440 Little Patuxent Parkway,
Suite 500,
Columbia, MD 21044, USA
Phone: 410-864-8488
Fax: 866-708-1242 | Email: info@perigonsoft.com | www.perigonsoft.com

రచనలకు ఆహ్వానము

TAM పత్రిక గత సంచిక మీరు చదివి ఆనందించారు అని ఆశిస్తున్నాము
(http://www.tamaryland.org/tam-patrika-details.html).

ఇక నుంచి TAM పత్రికను ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ ముందుకు తీసుకు రావాలని నిశ్చయించాము. దీనికి మీ అందరి సహకారం మేము కోరుకుంటున్నాము. ఔత్సాహిక రచయితలు, రచయిత్రులు మీ కలం కదిపి మీ ఆలోచనలు పంచుకోవడానికి TAM పత్రికను వేదిక చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మీకు వ్రాసే అలవాటు వున్నా..వ్రాయాలని మనసులో కోరిక వున్నా..TAM పత్రిక మిమ్ము వెన్నంటి ప్రోత్సహిస్తుంది. కింద పేర్కొన్న నియమాలు పాటిస్తూ, మీ ఆలోచనలు మాకు ఈ మెయిల్ ద్వారా tampatrika@tamaryland.org కు పంపించండి....తెలుగు భాష ఉన్నతికి తోడ్పడండి.

1) అమెరికాలో తెలుగు ప్రజల రోజు వారీ జీవితంలో ప్రతిబింబించే సమస్యలను స్పృశిస్తూ, వాటికి మీకు తోచిన పరిష్కారాలు సూచిస్తూ ఉండేవీ, చక్కటి తెలుగు హాస్యంతో కూడినవి, తెలుగు మహనీయుల జీవిత చరిత్రల గురించినవి, తెలుగు భాష ఉన్నతిని కోరుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రొత్సాహం అందించేలా ఉండే వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2) మీరు వ్రాసే విషయాలు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదు. అందరి మనోభావాలను గౌరవించేలా వుండాలి. ఏ కులాలను, మతాలను కించపరిచేలా ఉండకూడదు.

3) మీరు మాకు పంపే ఆర్టికల్స్ మీ సొంతం అని హామీ పత్రం జతపరచాలి. ఇతరుల నుంచి స్ఫూర్తి పొంది వ్రాసే వాటికి references ఇవ్వాలి.

4) మీరు వ్రాసేవి తెలుగులో ఉంటే మంచిది. తెలుగు టైపింగ్ కొరకు www.lekhini.org లేదా మరే ఇతర online టైప్ రైటర్ సదుపాయం ఉపయోగించుకోండి. చేతి వ్రాతతో పంపే వారు చక్కటి దస్తూరితో వ్రాసి స్కాన్ చేసి పంపగలరని మనవి.

5) TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి తారీఖున వెలువడుతుంది. మీ అమూల్యమయిన ఆర్టికల్స్/కథలు/కవితలు మాకు 15 రోజుల ముందుగా అందేట్లు చూడండి.

6) మీ ఆర్టికల్స్ ప్రచురణకు స్వీకరించబడితే మీకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

7) ప్రచురణ తుది నిర్ణయం సంపాదకులదే. ఏ కారణం చేతనయినా మీరు పంపిన ఆర్టికల్స్/కథలు/కవితలు మీరు కోరుకున్న సంచికలో మేము ప్రచురించలేకపోయిన ఎడల, తదుపరి సంచికలో ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

ఈ మెయిల్: tampatrika@tamaryland.org

TAM పత్రిక వెలువడు నెలలు (January, April, July, October)

తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్